డయాలసిస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

● గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

డయాలసిస్ మిషన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, జూలై 10 : కిడ్నీసమస్యతో బాధపడుతున్న రోగులు డయాలసిస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన లోని డయాలసిస్ సెంటర్‌కు నూతనంగా వచ్చిన మిషన్‌ను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు.రోజు రోజుకూ డయాల సిస్ రోగులు పెరిగిపోవడం వారికి అవస రమైన మిషన్లు తక్కువగా ఉండడంతో నూతన మిషన్ ప్రారంభించి నట్లు తెలి పారు.అలాగే జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారు లకు ఎమ్మెల్యే అందజేశారు. ఆయా కార్య క్రమాల్లో సూపరింటెండెంట్ నవీన్ క్రాంతి, ఆర్ఎం వృశాలి, సూపర్‌వైజర్ నర్సింహులు, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్లు నరహరి శ్రీనివాసులు, నాగిరెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, వేణుగో పాల్, సాయిశ్యాంరెడ్డి, సతీశ్‌కుమార్, రాముశెట్టి, కుర్మన్న, రమేశ్ పాల్గొన్నారు.

డీఈ మరణం ప్రజలకు తీరనిలోటు

● మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మదనాపురం, జూలై 10 : వనపర్తి జిల్లా ఆర్‌అండ్‌బీ డీఈ దానయ్య అకాల మరణం ఆయన కుటుంబం తోపాటు ప్రజలకు తీరనిలోటని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన రంగారెడ్డి జిల్లా కడ్తాలలో దానయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మదనాపురం శివారులోని ఆత్మకూర్ ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న మన్నెవాగు బ్రిడ్జి పనులపై డీఈ దానయ్య ప్రత్యేకశ్రద్ధ పెట్టి పనులను వేగవంతం చేశారని గుర్తుచేశారు. ప్రజలకు మెరుగైన సేవలు చేసేందుకు డీఈ దానయ్య రాత్రి పగలు శ్రమించారని, జిల్లా ప్రజలు ఒక మంచి అధికారిని కోల్పోయారని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అభినందన

విద్యార్థులను మెమెంటోలతో సన్మానిస్తున్న అధికారులు

ఉండవెల్లి, జూలై 10: మండలంలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో కాలేజీ టాపర్‌గా నిలిచిన విద్యార్థులను రీజినల్ లేవల్ కోఆర్డినేటర్ ఖాజముద్దీన్, అకాడమిక్ కోఆర్డినేటర్ మహ్మద్ సలీమ్, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మలతతో కలిసి శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థినుల చదువు కోసం అత్యధికంగా నిధులు మంజూరు చేయడం జరిగిందని, ప్రతిఒక్కరూ మంచిగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మత్స్యకారుల దినోత్సవం

జెండా ఎగుర వేస్తున్న మత్స్యకారులు

పెబ్బేరు, జూలై 10 : శ్రీరంగాపురంలో బుధవారం జాతీయ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ వద్ద మత్స్యకారుల జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వెంకటయ్య, కృష్ణయ్య, నర్సింహ, రఘు, నాగరాజు పాల్గొన్నారు.

వనపర్తి మండలంలో..

వనపర్తి టౌన్, జూలై 10 : జాతీయ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి స్వగృహంలో కాంగ్రెస్ నాయకులు మత్స్యకారులను సన్మానించారు. అనంతరం మత్స్య కార్మికులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో నందిమల్ల యాదవ్, కృష్ణ, కోట్ల రవి, కృష్ణయ్య, లక్ష్మయ్య, రంగస్వామి, నాగేంద్రం, కుర్మయ్య, పోశన్న, శ్రీను, కురుమూర్తి, బీసన్న ఉన్నారు.

ప్రపంచంలోనే రెండోస్థానం

వనపర్తి టౌన్, జూలై 10: చేపల పెంపకంలో ప్రపంచంలోనే భారతదేశం రెండోస్థానం నిలిచిందని జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, చీఫ్ ప్రమోటర్ బాలరాజు అన్నారు. బుధవారం మత్స్యశాఖ కార్యాలయంలో జాతీయ మత్స్యకారుల దినోత్సవాన్ని నిర్వహించారు.

జిల్లాస్థాయి కవిత, రూపకల్పన పోటీలు

వనపర్తి టౌన్, జూలై 10 : నేషనల్ గ్రీన్ కోరం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో బుధవారం జిల్లాస్థాయి కవిత పోటీలు, పోస్టర్ రూపకల్పన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్జీసీ కో-ఆర్డినేటర్ సుదర్శన్‌రావు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత భారత పౌరులపై ఉందన్నారు. అనంతరం మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సైన్స్ అధికారి శ్రీనివాస్, ఎన్జీసీ కో-ఆర్డినేటర్ సుదర్శన్ ఉన్నారు.

సైబర్‌నేరాలపై జాగ్రత్త వహించాలి

ఎర్రవల్లి చౌరస్తా, జూలై 10: సైబర్ నేరాలపై గ్రామస్తులు, విద్యార్థులు సైబర్‌నేరాల పై జాగ్రత్త వహించాలని ఎస్సై స్వాతి పేర్కొన్నారు. ఎస్పీ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు బుధవారం కళాజాత బృందం ఆధ్వర్యంలో ఎర్రవల్లి మండలంలోని బీ.బీరాపురంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు, రోడ్డుభద్రత నిబంధనలు, 100డయల్ ప్రాముఖ్యత, పోలీస్ చట్టాలపై వివరించారు. కార్యక్రమంలో కళాజాత బృందం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

చెరువులో మొసలి కలకలం

ధరూరు, జూలై 10 : మండలంలోని ఓబులోనిపల్లి గ్రామ శివారులోని చెరువులో మొసలి ప్రత్యక్షమైన ఘటన కలకలం రేపింది. రైతులకు చెరువు సమీపంలో బుధవారం మొసలి కనబడడంతో రైతులు దానిని తాళ్లతో బంధించి అధికారులకు సమాచారం ఇచ్చారు. వారు దానిని జూరాల ప్రాజెక్టులో వదిలినట్లు తెలిపారు.

మొసలిని తరలిస్తున్న దృశ్యం

కనీస వేతనాలు అమలుచేయాలి

● అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తల నిరసన

● ఘనంగా కార్మికుల కోర్కెల దినోత్సవం

మదనాపురం తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు

ఉండవెల్లిలో ఎమ్మెల్యే విజయుడుకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

ఆత్మకూరు, జూలై 10: అంగన్‌వాడీ, ఆశవర్కర్లు, పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలుచేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్. రమేశ్, బుచ్చన్న కోరారు. బుధవారం కోర్కెల దినోత్సవం సందర్భంగా ఆయా వర్కర్ల ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట రిలేదీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని తాసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. బీజేపీ విధానాలను సీఐటీయూ వ్యతిరేకిస్తుందన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతరం అందించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, ఆయా రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సంధ్య, విజయలక్ష్మి, రాణి, సత్యమ్మ, ఆశవర్కర్లు నవనీత, వెంకటేశ్, మున్సిపల్ కార్మికులు, హమాలీ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వేతనాలను పెంచాలి

అమరచింత, జూలై 10: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని సీఐటీయూ నాయకులు బుధవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా సీఐటీయూ నాయకులు రమేశ్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు నాగేంద్రమ్మ మాట్లాడి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసీల్దార్ షేక్‌చాంద్‌పాషాకు అందజేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల అంగన్‌వాడీల టీచర్లు సీఐటీయూ నాయకులు ఉన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు విరమించుకోవాలి

అయిజ, జూలై 10: కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు విరమించుకోవాలని సీఐటీయూ నాయకుడు హన్మంతురెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కార్మికుల కోర్కెల దినం సందర్భంగా పట్టణంలోని తాసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఆశ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం తాసీల్దార్ జ్యోతికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు హే మలత, సులోచన, సంతోషమ్మ, ఓబులమ్మ, సుజాత, లక్ష్మి, అరుణ, పార్వతి, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలని వినతి

అలంపూర్, జూలై 10: అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు బుధవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. గత ప్రభుత్వం అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ నేతలతో కలిసి తాసీల్దార్ మంజులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వడ్డేపల్లి మండలంలో..

వడ్డేపల్లి, జూలై 10: శాంతినగర్‌లోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ సంఘం ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ధర్నా చేపట్టారు. అనంతరం తాసీల్దార్ జోషికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పరంజ్యోతి, సీఐటీయూ, కార్మిక సంఘం నాయకులు సంజీవరాజు, హమాలీ సంఘ నాయకులు వేణు, ఆశ వర్కర్లు అనసూయమ్మ, లీలావతి, అంగన్‌వాడీ వర్కర్లు, మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు మధు, పరశురాములు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి

ఇటిక్యాల, జూలై 10: అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలకు కనీస వేతనం అమలుచేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు తాసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రెవెన్యూ సూపరింటెండెంట్ అజిత్‌కుమార్‌కు అందజేశారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, జూలై 10 : కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7నెలలు కావస్తున్నా కార్మికులకు ఇచ్చిన హామీలపై ఊసేత్తడం లేదన్నారు. జీవో నెంబర్ 10ని రద్దు చేయాలని, అంగన్‌వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 2లక్షలు, ఆయాలకు లక్ష ఇవ్వాలన్నారు. అంతకు ముందు బాలికల ఉన్నత పాఠశాల నుంచి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేశ్వరమ్మ, వనజ, సువర్ణ, అలివేల, నిర్మల, ప్రసన్న, అన్నపూర్ణ, రేవతి, ప్రేమలత, భాగ్య, మంజుల, మాధవి తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ తాసీల్దార్ మంజులకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కేంద్రం విధానాలపై ఉద్యమించాలి

మదనాపురం, జూలై 10: కేంద్రం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలని సీఐటీయూ నాయకులు నిక్సన్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు శారద పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

పెద్దమందడి, జూలై 10: బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మికుల వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ అన్నారు. బుధవారం కార్మికుల కోర్కెల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అదేవిదంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నేతలు రామచంద్రమ్మ, వెంకటేశ్వరమ్మ, రాధ, లక్ష్మి, బాలమణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ధర్నా

పెబ్బేరు, జూలై 10: మున్సిపల్ కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని బుధవారం పెబ్బేరు తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డీటీ లక్ష్మీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకుడు మండ్లరాజుతో పాటు పలుపురు పాల్గొన్నారు.

తాసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశల ధర్నా

మల్దకల్, జూలై 10 : ఆశ వర్కర్లు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తాసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు కాంతమ్మ, జయమ్మ, వసంత, రత్నమ్మ, వరలక్ష్మి, సరోజ, పద్మ, పార్వతి, అనిత, శాంతకుమారి, సుజాత, నర్సమ్మ, రాధ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఎం ప్రైవేటీకరణను విరమించుకోవాలి

ధరూరు, జూలై 10 : ఎన్‌హెచ్ఎంను ప్రైవేటీకరణ చేసే ఆలోచనను కేంద్రం వెంటనే విరమించుకోవాలని ఆశలు డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని తాసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు ఆండాళమ్మ, సుజాత, రాధ, సరళ, ఆశమ్మ, ఆదిలక్ష్మి, సుధారాణి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విజయుడుకు వినతి

ఉండవెల్లి, జూలై 10: కార్మికుల కోరికల దినోత్సవం సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయుడుకు ఆశకార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి మాట్లాడుతూ.. ఆశ కార్యకర్తలకు పనికి తగ్గ వేతనం అందిచి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయం పరకు ర్యాలీగా వెళ్లి తాసీల్దార్ సలీమ్‌ద్దీన్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాండు, వెంకటేశ్వర్లు, నర్సింహ, ఆశకార్యకర్తలు వెంకటేశ్వరమ్మ, అమ్ములమ్మ, బీసమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

ఇటిక్యాల తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతున్న కార్మికులు

పెబ్బేరులో వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు

మల్దకల్ తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆశలు

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

● కలెక్టరేట్ వద్ద కార్మికుల ఆందోళన

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

గద్వాల, జూలై 10: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ నుంచి కొత్త కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించి అనంతరం అదనపు కలెక్టర్‌కు కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేరు నర్సింహ మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ, రైల్వే, బొగ్గు గనులు, అడవులు, భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా వారిని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం అందించి, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఆశ వర్కర్లకు నిర్వహిస్తున్న పరీక్ష రద్దు చేయాలని, ఆశ , అంగన్‌వాడీ, ఐకేపీ తదితర వాటిలో పనిచేస్తున్న వర్కర్లకు కార్మికులుగా గుర్తించి చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు అందజేశారు.కార్యక్రమంలో యూనియన్ నాయకులు పద్మమ్మ, సునీత, రాజేశ్, గట్టన్న, రంగన్న, తిమ్మప్ప, శివ తదితరులు పాల్గొన్నారు.

గడ్డి మందు కొట్టిన వ్యక్తిపై కేసు

అలంపూర్, జూలై 10: మండలంలోని క్యాతూరుకు చెందిన నర్సన్న పంటపొలంలో అదే గ్రామానికి చెందిన హరిజన గోవింద్ గడ్డిమందు కొట్టి పంటను నాశనం చేశాడని బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు గోవింద్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

పాఠశాలకు బ్లాక్ బోర్డులు వితరణ

గోపాల్‌పేట, జూలై 10 : రేవల్లి మండలంలోని తల్పునూర్ ఉన్నత పాఠశాలకు బుధవారం గ్రామ చైతన్య యువజన సంఘం వారు బ్లాక్ బోర్డులను వితరణ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పాఠశాలలో విద్యార్థులకు మూత్రశాలలు లేక ఇబ్బందులు పడుతున్నారని, కిటికీలకు తలుపులు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఏర్పాటు చేయించాలని కోరారు. విద్యార్థుల ఇబ్బందులు చూసి తమ వంతుగా విద్యార్థుల బోధనకు అవసరమయ్యే బ్లాక్ బోర్డులు పాఠశాలకు అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు సురేశ్, ఉపాధ్యక్షుడు ఖాజా, కార్యదర్శి కృష్ణయ్య పాల్గొన్నారు.

బ్లాక్ బోర్డులు అందజేస్తున్న యువజన సంఘం సభ్యులు

హామీలను అమలు చేయాలి

వనపర్తి టౌన్, జూలై 10 : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ నగేశ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే రూ.2లక్షల రుణమాఫీ, వానకాలం, యాసంగి సీజన్‌కు ప్రతి ఎకరానికి రూ.15వేల రైతు భరోసా సాయం, కౌలు రైతులకు రూ.15వేలు, రైతు కూలీలకు రూ.12వేలు తక్షణమే ఇవ్వాలని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలుపర్చాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు నారాయణనాయుడు, కార్యదర్శి రామన్‌గౌడ్, మెంటెపల్లి పురుషోత్తం, సబ్బిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాజశేఖర్‌గౌడ్ ఉన్నారు.

మొక్కలు నాటిన మెకానిక్‌లు

వనపర్తి టౌన్, జూలై 10 : జిల్లా కేంద్రంలోని మెట్టుపల్లిలో ఉన్న మెకానిక్ సంఘ భవనం పరిసరాల్లో బుధవారం సంఘం నాయకులు మొక్కలు నాటారు. ఈసందర్భంగా మెకానిక్ సంఘం అధ్యక్షుడు బాలకృష్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు కృష్ణసాగర్ అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావడంతో సంఘీభావంగా కృష్ణసాగర్‌తో మొక్కలు నాటించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించి భవిష్యత్‌తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో మెకానిక్ సంఘం సభ్యులు రామస్వామి, రవిసాగర్, అశోక్, కోటేశ్, రాము, రాజు, కుమార్, రాములు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

అయిజ, జూలై 10: పట్టణ ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ దేవన్న పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 3, 5వ వార్డుల్లో చైర్మన్ పర్యటించారు. వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని డ్రైనేజీలను శుభ్రపర్చి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. మిషన్ భగీరథ పైప్‌లైన్లు లీకేజీ లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అక్కడక్కడా పెరిగిన ముళ్లపొదలను తొలగించాలన్నారు. పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీరాములు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ఎర్రవల్లి చౌరస్తా, జూలై 10: కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ కథనం మేరకు.. ఇటిక్యాల మండలం ఉదండాపూర్‌కు చెందిన నర్సింహులు(34)కూలి పనిచేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. కొన్నేండ్లుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నాడు. మంగళవారం సాయంత్రం ఎవరూలేని సమయంలో పత్తి చేనుకు కొట్టే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు కర్నూలు దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. భార్య పావని ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాతకార్మికులనే కొనసాగించాలి

మానవపాడు, జూలై 10: మండలంలోని చిన్నపోతులపాడు పంచాయతీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులను తొలగించాలని కొందరు గ్రామస్తులు కోరారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు బుధవారం పంచాయతీ ఆవరణలో గ్రామ ప్రత్యేకాధికారి సమక్షంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామస్తులు 160మంది హాజరయ్యారు. సభలో పాత పారిశుధ్య కార్మికులనే కొనసాగించాలని గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

గోపాల్‌పేట్,జూలై 10: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని ఏఎంవో మహానంది, పాఠశాల హెచ్ఎం విజయ అన్నారు. జిల్లాస్థాయి పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రీన్‌కోర్ కమిటీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పర్యావరణ ఆంగ్ల కవితల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో షబానా, సునీత, చెన్నపద్మ, ప్రవీణ, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.